కథా సంకలనం

రాయలసీమ రచయిత్రుల కథలు

సంపాదకుడు: డా.ఎం.పాలకిషన్

రాయలసీమ రచయిత్రుల కథలు

సంపాదకత్వం

డా॥ ఎం. హరికిషన్

94410 32212

దీప్తి ప్రచురణలు

మ్యూజియం రోడ్డు, విజయవాడ - 520 002

Rayalaseema
Rachayitrula Kathalu

Dr.M.Hari kishan
45/205-1
teachers colony
kurnool
cell: 9441032212

First Print : Jan 2020
Price : Rs. 300/-

Cover : Dhundrapelli Babu

Design : T. Saibaba

Printers: Vanaja Graphics.

Publishers:
Deepthi Prachuranalu,
27-20-46, Museum Road,
Governerpet,
Vijayawada-520 002
Phone: 0866 2576864
Cell: 98490 65280

కృతజ్ఞతలు

ఈ సంకలనానికి సవివరమైన ముందుమాట రచించిన

✧ రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి గారికి

రాయలసీమ తొలి కథలు అందించిన

✧ తవ్వా వెంకటయ్య గారికి

నా ప్రయత్నానికి అండగా నిలిచిన

✧ భూతమాపురం రామసుబ్బారావు గారికి

కథలు సేకరించడంలో , ఎన్నుకోవడంలో సహకరించిన

✧ టి.ఎస్. కృష్ణమూర్తి గారికి

✧ తవ్వా ఓబుల్ రెడ్డి గారికి

✧ జి. వెంకట కృష్ణ గారికి

✧ పలమనేరు బాలాజీ గారికి

✧ డా.ఎం. ప్రగతి గారికి

కవర్ డిజైన్ చేసిన చిత్రకారుడు

✧ బాబు గారికి

సకాలంలో డిటీపి పూర్తి చేసిన

✧ దస్తగిరి

✧ సాయిబాబలకు

పుస్తకంలో అచ్చుతప్పులు చాలావరకు తగ్గించిన నా శ్రీమతి

✧ డా.కె. చంద్ర మౌళినికి

కథలను పంపి నా ప్రయత్నాన్ని స్వాగతించిన

✧ రాయలసీమ రచయిత్రులకు

నా మాటమీద నమ్మకంతో ఈ సంకలనం ప్రచురించడానికి ముందుకు వచ్చిన దీప్తి ప్రచురణలకి

ముందుమాట – రాచపాళెం చంద్రశేఖర రెడ్డి – 6
1. చీకట్లో చిరుదీపాలు – కానాల నాగలక్ష్మమ్మ – 11
2. మా బావ – రేవనూరి శమంత – 26
3. జవాబు లేని ప్రశ్న – కోమలాదేవి – 32
4. రెండోవాడు – తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం – 44
5. ఎవరి విలువలు నాన్నా – డా.జె. భాగ్యలక్ష్మి – 50
6. బ్రిడ్జి క్రింద – ఆర్. వసుంధరాదేవి – 59
7.సమ్మె – చెరుకూరి కమలామణి – 77
8. నీ గుండె కార్చిన కన్నీళ్లు – చక్కిలం విజయలక్ష్మి – 84
9. ది మెర్సీ కిల్లింగ్ – కీ.శే. తెనాలి సుశీలా దేవి – 94
10. కాశీయాత్ర – ఎ. జయలక్ష్మి రాజు – 117
11. రెక్కలున్న పిల్ల – ఎస్. జయ – 123
12. స్టేషనుకు రండి – డా. జోలెపాలెం మంగమ్మ – 132
13. వెన్నెల్లో చీకటి మరకలు – పి. శైలజ – 140
14. ఆ గమ్యం ఎక్కడికో – పి.షెహనాజ్ బేగం – 150
15. గాజుకళ్ళు – జి. నిర్మలారాణి – 155
16. తారాబాయి తాజ్‌మహల్ – ఆర్. శశికళ – 164
17. జ్ఞాపిక – సి. ఉమాదేవి – 170
18. మన్నులో మన్నునై – ఎం.ఆర్. అరుణకుమారి – 177
19. కుయెట్ రైలు – ఎం. విష్ణుప్రియ – 184
20. సిలుకు జబ్బా – డేగల అనితాసూరి – 198
21. లాటిట్యూడ్ – పసుపులేటి గీత – 204
22. అపురూపం – డా.లక్ష్మీ రాఘవ – 211
23. ఫోను పిలిచింది – కీ.శే . కె. వసంత ప్రకాష్ – 217
24. నా – శైలజామిత్ర – 224

25. బాడీ సర్వీసింగ్ – గండికోట వారిజ – 230
26. గడేలమ్మ – నాగమ్మ పూలే – 239
27. తపన – కీ.శే. రాణీ పులోమజా దేవి – 247
28. మచ్చ – కొమ్మద్ది అరుణా రమణ – 260
29. రెండు సందర్భాలు – డా.కె.సుభాషిణి – 268
30. వెలుగు పోరాటం – కొలకలూరి మధుజ్యోతి – 281
31. రేపటి కిరణం – చిలుకూరి దీవెన – 295
32. ఎంగిలాకు – మహాసముద్రం కోదండరెడ్డి దేవకి – 302
33. నీళ్లు – మమత కొడిదెల – 309
34. మబ్బులు తొలగిన ఆకాశం – డా.సి.ఎం.అనూరాధ – 317
35. ఒక పక్షి కథ – వరలక్ష్మి – 323
36.జాతస్య మరణం ధృవం – పేరం ఇందిరాదేవి – 327
37. తీరని దుఃఖం – డా.కె. చంద్ర మౌళిని – 336
38. మరణ వాంగ్మూలం – డా.ఎం. ప్రగతి – 342
39. అనురాగ సంగమం – గంజాం భ్రమరాంబ – 349
40. నల్ల డబ్బు – ఎండపల్లి భారతి – 356
41. చిన్నబోయిన ఆకాశం –కళ్యాణదుర్గం స్వర్ణలత – 362
42. తనదాకా వస్తే – భాస్కర బాలభారతి – 370

✧ అనుబంధం ✧

భారత కథానిది మాసపత్రికలో దొరికిన రాయలసీమ రచయిత్రుల తొలికథలు – 4

1. సుందరి – మామిడి రుక్మిణమ్మ – 378
2. సీతాబాయి – పూండి చెల్లమ్మ – 385
3. బారాకట్ట – శ్రీమతి అలవేళమ్మ – 387
4. అత్తగారురేదియో తెలిసికొంటిరా – డి. పాపమ్మ – 389

మేం వెనకబడిలేం

రాచపాళెం చంద్రశేఖరరెడ్డి

1953 నాటి ఆంధ్రరాష్ట్రం , 1956 నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 2014 నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం – ఈ మూడు సందర్భాలలో, భౌగోళిక సరిహద్దులు మారినప్పుడల్లా రాయలసీమకు జరిగింది నష్టమేనని, రాయలసీమ ప్రజలకు మిగిలింది కష్టాలూ కన్నీళ్ళేనని చరిత్ర రుజువు చేస్తున్నది. రాయలసీమ చరిత్ర అంటే రాయలసీమ ప్రజల జీవితానుభవాలసారమే. గత అయిదున్నర దశాబ్దాలలో తెలుగునేలను పాలించిన వాళ్ళలో రాయలసీమవాళ్ళే ఎక్కువ. కనీసం 15సార్లు రాయలసీమ నాయకులే, రాయలసీమ గెలిపించిన ఇతర ప్రాంత నాయకులే ముఖ్యమంత్రులయ్యారు. అయినా రాయలసీమ ప్రజల కష్టాలు తగ్గిపోవలసినంతగా తగ్గిపోలేదు. నష్టం అరికట్టబడవలసినంతగా అరి కట్టబడలేదు. భౌగోళికంగా మార్పు వచ్చినప్పుడంతా రాయలసీమ పరిస్థితి పెనం మీదినుంచి పొయ్యిలో పడినట్లౌతున్నది. వడ్డించేవాడు మనవాడైతే ఏ పంక్తిలో కూర్చున్నా ఒకటే అనే సామెత రాయలసీమ విషయంలో అబద్ధమని రుజువౌతున్నది. దీనికి వివరణ, గణాంకాలు అక్కరలేదు. రాయలసీమ ప్రజల జీవనవిషాదాలే నిదర్శనాలు. ఒక ప్రాంతం ఇతర ప్రాంతాలతో కలిసి సహజీవనం చేస్తున్నప్పుడు, తాను సహజంగా వుండవలసిన అభివృద్ధిని పొందలేనపుడు, ఆ సహజీవనం ఎందుకు? అనే ప్రశ్న కలగడం సహజం. అన్ని ప్రాంతాలూ సమానాభివృద్ధిని పొందకపోతే, ఆ కలయికకు అర్థముందా? అని సందేహం కలుగుతుంది. అన్ని ప్రాంతాల సమానాభివృద్ధి సాధ్యం కానపుడు, ఏ ప్రాంతానికాప్రాంతం తనను తాను అభివృద్ధి చేసుకుంటే తప్పేమిటని కూడా అనిపిస్తుంది. రాయలసీమ నాలుగు జిల్లాల నుండి ముఖ్యమంత్రులు రూపొందినా, ఈ ప్రాంతం ఇంకా ఎందుకు ఇలా ఉంది అని కూడా అనిపిస్తుంది. ఇది ఇప్పటి రాయలసీమ అస్తిత్వ ప్రశ్న.

ఈ ప్రశ్నను సమాజంలోకి తీసుకుపోవడంలో, ఈ ప్రశ్నకు సమాధానాన్ని అన్వేషించడంలో రాయలసీమ రచయితలు మొదటినుంచీ ఏదో ఒక స్థాయిలో నిమగ్నమౌతూనే ఉన్నారు. అసంఖ్యాకంగా రాయలసీమ రచయితలు తమను తాము నిర్వచించుకుంటున్నారు. రాష్ట్ర అవతరణ నాటి నుంచే చూసుకున్నా విద్వాన్ విశ్వం, పుట్టపర్తి నారాయణాచార్యులు నుండి నేటి యువరచయితలదాకా కవులు, కథకులు, నవలా రచయితలు కొంతవరకు నాటకరచయితలు రాయలసీమ అస్తిత్వ వేదనను చాటుతూనే ఉన్నారు. రాయలసీమ సాహిత్య విమర్శకులు తమ ప్రాంత సాహిత్యంలో ప్రతిబింబించే సీమ అస్తిత్వ వేదనను వివేచిస్తూనే ఉన్నారు. రాళ్ళపల్లి, జానమద్ది, రారా వంటి వాళ్ళ కాలం నుండి నేటి యువవిమర్శకుల దాకా ఈ పనిలో నిమగ్నమౌతున్నారు. ఈ కృషిలో మహిళల పాత్ర తక్కువది కాదు. సృజనాత్మక సాహిత్య సృష్టిలోనూ, దాని వివేచనలోనూ రాయలసీమ మహిళలు తమ వంతు కర్తవ్యం నిర్వహిస్తున్నారు.

మిత్రుడు డా.పం.హరికిషన్ ఇప్పుడు సంకలనం చేసిన "రాయలసీమ రచయిత్రుల కథలు" ఇందుకు ఒక తాజా ఉదాహరణ. రాయలసీమ పరిధిగా, లేదా ఒక జిల్లా పరిధిగా ఇప్పటికే అనేక కవిత్వ సంకలనాలు, కథా సంకలనాలు వచ్చాయి. విమర్శగ్రంథాలు కూడా వచ్చాయి. విమర్శ వ్యాసాలు సరేసరి. సీమ కథలు, సీమ కవిత, వాలిన మబ్బులు, కర్నూలు కథ, కడప కథ, చిత్తూరు కథ, అనంత కవిత, కర్నూలు కవిత, ఇనపగజ్జల తల్లి వంటి అనేక సంకలనాలు వచ్చాయి. కల్లూరు అహోబలరావు, అవ్వాది నారాయణ మొదలు కిన్నెర శ్రీదేవి , అప్పిరెడ్డి హరినాథరెడ్డి, తవ్వా వెంకటయ్య, పొదిలి నాగరాజు మొదలైన వాళ్ళ దాకా సాహిత్య విమర్శకులు, పరిశోధకులు రాయలసీమ సాహిత్య చరిత్రను వివేచిస్తూనే ఉన్నారు.

డా.ఎం.హరికిషన్ స్వయంగా కథా రచయిత, పరిశోధకుడు, సంపాదకుడు, బాలసాహిత్యకారుడు, పైగా అధ్యాపకుడు. ఈయన మాయమ్మ రాచ్చసి, నయాఫత్వా, నేను మాయమ్మ, కందనవోలు కథలు మొదలైన కథాసంపుటాలు ప్రచురించారు. కర్నూలు కథకు సంపాదకత్వం వహించారు. "కేతు విశ్వనాథరెడ్డి కథలు – సామాజిక దర్శనం" అనే అంశం మీద పరిశోధించారు. కర్నూలుజిల్లా చరిత్ర, కొండారెడ్డి బురుజు, కర్నూలుజిల్లా మహనీయులు వంటి చరిత్ర గ్రంథాలు రచించారు. ఈయన ఇప్పుడు ఈ రాయలసీమ రచయిత్రుల కథలు సంకలనం చేసి ప్రచురించారు. ఈ గొప్ప పని చేసినందుకు హరికిషన్‌ను మనసారా అభినందిస్తున్నాను.

ఈ సంకలనంలో నలభై ఆరుమంది రాయలసీమ మహిళలు రాసిన నలభైఆరు కథలున్నాయి. నాలుగు కథలు తవ్వా వెంకటయ్య ''భారతకథానిధి'' పత్రిక నుండి వెలికితీసినవి. అవి 1926–28 మధ్య కాలానివి. వీటిని హరికిషన్ అనుబంధంలో పెట్టారు. 42 కథలను ప్రధాన భాగంగా పెట్టారు. ఈ సంకలనం చూడగానే రాయలసీమ నుండి ఇంతమంది కథానికా రచయిత్రులు వచ్చారా అని అనిపిస్తుంది. ఇంతమంది కథారచయిత్రులు ఉండడం నిజం గనక సంతోషం కలుగుతుంది. ''మనం వెనకబడిలేం'' అని ఆత్మస్థైర్యమూ కలుగుతుంది. ఈ కథారచయిత్రులలో కొందరు ఇరవయ్యవ శతాబ్దం ప్రారంభంలో, మరికొందరు స్వాతంత్ర్యానికి ముందు, ఇంకొందరు స్వాతంత్ర్యానంతరం పుట్టినవాళ్ళు. అలా ఇందులో మూడు తరాలవాళ్ళు ఉన్నారు. అనుబంధంలోని నాలుగు కథలు తప్ప, ప్రధానభాగంలోని 42 కథలూ, బహుశా స్వాతంత్ర్యానంతర కాలంలోనే రాయబడి ఉంటాయి. అందువల్ల ఈ కథలన్నీ స్వాతంత్ర్యానంతరం మన సమాజ పరిణామాలను ప్రతిబింబిస్తున్నాయి.

ఈ రచయిత్రులందరూ రాయలసీమ వాళ్ళే అయినా, వీళ్ళు మూడు రకాలుగా ఉన్నారు. 1.రాయలసీమలో పుట్టి రాయలసీమలోనే బతుకుతున్నవారు. 2. రాయలసీమలో పుట్టి ఉద్యోగం వల్లనో, వివాహం వల్లనో, మరో కారణంచేతనో ఇతర ప్రాంతాలలో నివసిస్తున్నవారు. 3. ఇతర ప్రాంతాలలో పుట్టి, వివాహ, ఉద్యోగ, ఇతరేతర కారణాలవల్ల రాయలసీమలో నివసిస్తున్నవాళ్ళు. వీరి సంఖ్య రెండుకి మించి లేదనుకుంటా. వీళ్ళందరూ రాయలసీమవారే.

ఈ సంకలనంలోని కథలు అన్నీ రాయలసీమ నిర్దిష్ట జీవితానికే పరిమితమైనవి కావు. రాయలసీమ ప్రజల కడగండ్లను చిత్రించినవీ ఉన్నాయి. ఇతర రకాల, ఇతర ప్రాంతాల జీవితాలను చిత్రించినవీ ఉన్నాయి. ఈ కథలు భారతదేశంలో అనేక ప్రాంతాలలో అనేక స్థలాలలో నడిచాయి. రచయిత్రులు తమ సామాజిక పరిశీలనా ఫలితాలను ఈ కథలుగా మలిచారు. అందువల్ల ఈ రాయలసీమ కథా రచయిత్రుల కథలలో రాయలసీమతో పాటు, విస్తృత భారతీయ సమాజం కూడా ప్రతిఫలిస్తున్నది.

మొత్తం తెలుగు కథయిత్రుల సంఖ్యలో రాయలసీమ కథయిత్రుల సంఖ్య పరిమితమే అయినా, వస్తువైవిధ్య నిర్వహణలో వీళ్ళు వెనకబడిలేరు. వర్తమాన సమాజవాస్తవికతను అనేక ముఖాలుగల సమాజ ప్రతిమను ప్రదర్శించారు. కొన్ని మధ్యతరగతి కథలు, ఇంకొన్ని క్రింది తరగతి కథలు. రచయిత్రులలోను కొందరిది మధ్యతరగతి దృష్టి, ఇంకొందరిది శ్రామికవర్గ దృష్టి. ఈ కథలలో వైవిధ్యభరితమైన

స్త్రీపురుష సంబంధాలు ఎక్కువగా ఆవిష్కృతమయ్యాయి. కాశీయాత్ర, మా బావ, ది మెర్సీ కిల్లింగ్, రెక్కలున్న పిల్ల వంటి కథలు ఇందుకుదాహరణలు. రాయలసీమ ప్రాదేశిక వాస్తవాలను, కరవు కక్షలు, వాటి దుష్పరిణామాలు, రాయలసీమ నీటి పోరాటాలు ఈ సంకలనంలో ప్రధాన స్థానమాక్రమించాయి. గాజుకళ్ళు, తారాబాయి తాజ్ మహల్, కుయెట్‌రైలు, రెండు సందర్భాలు, బ్రిడ్జి కింద, మచ్చ, నీళ్ళు మొదలైన కథలు ఈ దృష్టితో వచ్చినవే. వర్తమాన విద్యావ్యవస్థ, దాని ఫలితాలను చిత్రించే చీకట్లో చిరుదీపాలు, రేపటి కిరణం వంటి కథలు ఇందులో ఉన్నాయి. సామాజిక వ్యవస్థల స్వరూపస్వభావాలను కథయిత్రులు ఎంత స్పష్టమైన వైఖరితో అర్థం చేసుకోగలరో, దానిని ప్రతీకాత్మకంగా వ్యక్తం చేయగలరో ఈ సంకలనంలోని 'ఒక పక్షికథ' వంటి కథలు రుజువు చేస్తున్నాయి. పేదరికం మీద ఇప్పటిదాకా ఎన్ని కథలు వచ్చి ఉంటాయో లెక్కగట్టలేం. సీమకథయిత్రులు ఈ విషయంలో వెనకబడిలేరు. కష్ట జీవుల పక్షం వహించడంలో వీరు 'తీరని దుఃఖం' వంటి కథల ద్వారా రుజువు చేసుకుంటున్నారు. అలాగే ప్రపంచీకరణ ప్రభావాన్ని ఆవిష్కరించడంలో సీమకథయిత్రులు 'ఆ గమ్యం ఎక్కడికో', లాటిట్యూడ్ వంటి కథల ద్వారా ప్రయత్నించారు.

సామాజిక వాస్తవికతను వస్తువుగా తీసుకోవడమే గాకుండా దానిని వాస్తవిక రీతిలోనే కథనం చేయడానికి రాయలసీమ కథయిత్రులు ప్రయత్నించారు. ఈ కథలలో పాఠక అనుకూల దృష్టి స్పష్టంగా కనిపిస్తుంది. పనిగట్టుకొని పాఠకులను దూరం చేసుకునే ప్రయత్నం ఎవరూ చేయలేదు. అనేక సామాజిక శ్రేణుల, బృందాల జీవితాలను కథలుగా మలచడంలో కొందరు సాధారణ భాషను, మరికొందరు ప్రాదేశిక భాషను ఉపయోగించారు. రాయలసీమ మట్టివాసన వంటి భాషను కొందరు అద్భుతంగా తమ కథనానికి ఉపయోగించుకున్నారు. కొన్ని కథలు చాలా సీరియస్‌గానూ, మరికొన్ని కథలు సున్నిత హాస్యభరితంగానూ ఉన్నాయి. కడుపు నిండిన కథలు కనిపించవు. కడుపు కాలిన కథలే చాలావరకు. రాయలసీమ కథయిత్రులలో ఒక స్పష్టమైన వైఖరి ఏర్పరచుకున్న వాళ్ళు కొందరు కాగా, దానిని ఏర్పరచుకుంటున్న క్రమంలో కొందరున్నారు. మధ్యతరగతికి చెందిన కథయిత్రులు శ్రామికవర్గం వైపు మొగ్గడం ప్రత్యేకంగా గమనించవచ్చు.

రాయలసీమ కథాకాశంలో సగం స్థానాన్ని దక్కించుకునే దిశగా కథయిత్రులు ప్రయాణిస్తున్నారు. అలా జరిగినప్పుడే సాహిత్యరంగంలో సమతుల్యత సిద్ధిస్తుంది.

ఈ సంకలనం ఈ వాస్తవాన్ని చాటుతున్నది. 'సీమకథలు' తర్వాత, హరికిషన్ తెచ్చిన ఈ సంకలనం రాయలసీమ సాంస్కృతిక రంగంలో మిగతా ప్రాంతాలతో కలిసి నడుస్తున్న తీరుకు నిదర్శనం. 1882 నుండి రాయలసీమ నుండి వస్తున్న కథానికా సమూహంతో కథా రచయిత్రులు నిర్వహించిన పాత్రకు సాక్ష్యం ఈ సంకలనం. ఈ మంచి పని చేసిన హరికిషన్‌కు రాయలసీమ రచయితల తరపున, పాఠకుల తరపున, రాయలసీమ ఉద్యమకారుల తరపున మరోసారి అభినందనలు.

ఈ సంకలనం రాయలసీమ పరిధిగా మరిన్ని కథాసంకలనాలు రావడానికి ప్రేరణనిస్తుంది. రాయలసీమ సేద్యం కథలు, రాయలసీమ వృత్తుల కథలు, రాయలసీమ దళిత కథలు, రాయలసీమ ఉమ్మ్యమ కథలు వంటివి రావలసి ఉంది. వాటిల్లోనూ కథయిత్రుల పాత్రను గుర్తించవలసి ఉంది.

అనంతపురం
21-12-2019

Rayalaseema Rachayitrula Kathalu

Price : Rs. 300/-
pages : 392
stories : 46

* * * * * * * * *

పుస్తకం కావలసిన వారు సంప్రదించండి :

దీప్తి ప్రచురణలు

మ్యూజియం రోడ్డు, విజయవాడ - 520 002

Phone: 0866 2576864
Cell: 98490 65280

* * * * * * * * *

సంపాదకుడు:

డా.ఎం.హరి కిషన్

94410 32212

రాయలసీమ రచయిత్రుల కథలు

సంపాదకత్వం

డా॥ ఎం. హరికిషన్

94410 32212

దీప్తి ప్రచురణలు

ముళ్ళపూడిపల్లి, కాకినాడ-533 003

ఏపీ: 9849065280

కానాల నాగలక్ష్మమ్మ
రేవనూరి శమంత
కోమలా దేవి
తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం
డా॥ జె. భాగ్యలక్ష్మి
ఆర్. వసుంధరా దేవి
చెరుకూరి కమలామణి
చక్కిలం విజయలక్ష్మి
కీ॥శే॥ తెనాలి సుశీలా దేవి
ఎ. జయలక్ష్మి రాజు
ఎస్. జయ
డా॥ జోలెపాలెం మంగమ్మ
పి. శైలజ
పి. షెహనాజ్ బేగం
జి. నిర్మలా రాణి
ఆర్. శశికళ
సి. ఉమాదేవి
ఎం. ఆర్. అరుణ కుమారి
ఎం. విష్ణుప్రియ
దేగల అనితాసూరి
పసుపులేటి గీత
డా॥ లక్ష్మీ రాఘవ
కీ॥శే॥ కె. వసంత ప్రకాష్
శైలజామిత్ర
గండికోట వారిజ
నాగమ్మ పూలే
కీ॥శే॥ రాణీ పులోమజా దేవి
కొమ్మద్ది అరుణా రమణ
డా॥ కె. సుభాషిణి
కొలకలూరి మధుజ్యోతి
చిలుకూరి వీణెన
మహాసముద్రం కోదండరెడ్డి దేవకి
మమత కొడిదెల
డా॥ సి.ఎం. అనూరాధ
వరలక్ష్మి
పేరం ఇందిరాదేవి
డా॥ కె. చంద్రమౌళిని
డా॥ ఎం. ప్రగతి
గంజాం భ్రమరాంబ
ఎందవల్లి భారతి
కళ్యాణదుర్గం స్వర్ణలత
భాస్కర బాలభారతి

కథా సంకలనం

రాయలసీమ రచయిత్రుల కథలు

సంపాదకుడు: డా.ఎం.పాలకృష్ణన్